Reg No. M. 3152.

30-9-49 శుక్రవారము

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 39



కరాచీలోవున్న స్వామి నారాయణ ఆలయం. ఇందులోనే పాకిస్థాన్‌లోని హిందూ కాందిశీకులు తలదాచుకొంటున్నారు.

## ప్రముఖ కరాచీ హిందువులు గెంటబడతారా?

కరాచీలోని ప్రముఖ హిందువులను, ముఖ్యంగా స్వామినారాయణ హిందూ కాందిశీక శిబిర సేవకులను కరాచీనుండి గెంటుటకు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని 'జమీన్ రైతు' కరాచీ విలేఖరికి అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది.

సక్కూరు కలహాల కారణంగా ప్రతి దినం 200 మంది హిందువులు సైకాందిశీక శిబిరానికి చేరుతున్నారు. ప్రతివారం 1000 మంది హిందువులు సింధులో యిండియాకు పోతున్నారు.

ఆరునెలల క్రితమే పాకిస్థాన్ రాయబారిని మాస్కోకు పంపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవి. విభజనకుముందు, బెంగాల్ ప్రధానిగా వుండిన సుహ్రావర్ది అన్నను రాయబారిగా నియమించి అతని నియామకాన్ని విదేశీ వ్యవహారాలశాఖ ప్రకటించడంకూడా జరిగింది. ఇంతలోనే ఒక పెద్దచిక్కు వచ్చి కూర్చున్నది. తమ రాయబార కార్యాలయాన్ని, ట్రేడ్ కమిషనర్ ఆఫీసును కరాచీతోపాటు, పెషావర్‌లో మరొకటి నెలకొల్ప నీయవలెనని రష్యా పట్టుపట్టింది. దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు. దీంతో మాస్కోకు పాకిస్థాన్ రాయబారిని పంపడం విరమించుకొన్నారు. అందువల్ల ఇప్పటివరకు రెండు దేశాలు రాయబారులను పంపుకోడం జరగలేదు. రేపు లియాకత్ అలీఖాన్ మాస్కో పోయినప్పుడు యీ విషయంలో తాడోపేడో తేలిపోతుంది.

అమెరికా, మాస్కో, బ్రిటన్, యితర యూరోపియన్ దేశాలలో అఫ్ఘనిస్థాన్ పర్యటనకు కూడా ఎక్కువ ప్రాముఖ్యత యివ్వబడుచున్నది. లియాకత్ అలీఖాన్ మాస్కో యాత్ర- రేపు నెహ్రూ అమెరికాకు పోయినప్పుడు అపత్రికలలో గందరగోళం కలుగ చేయుటకు- పాకిస్థాన్

# భారతవస్త్ర బహిష్కరణోద్యమంలోని ఆంతర్యం తెలుసుకోండి!

కరాచీ సెప్టంబరు 7

గిల్గిట్ను పరాచీ మిత్రరాజ్యసమితి అధ్వర్యం క్రింద వుంచడానికి కాశ్మీర్ కమీషన్ సూచించిందని జమీన్ రైతు కరాచీ విలేఖరికి తెలుస్తున్నది. మిత్రరాజ్యసమితి యీ సమావేశంలో యీప్రశ్న చర్చకువచ్చేట్లయితే, దీన్ని రష్యా వ్యతిరేకించవచ్చునని కూడా తెలుస్తున్నది. గిల్గిట్ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వంక్రింద - యదార్థంగా చెప్పవలసివస్తే పాకిస్థాన్ క్రింద వున్నదనేది పాఠకులకు తెలిసినదే. అందువల్ల పాకిస్థాన్ దానిని వదలుకొనుటకు యిష్టపడదు. దానికి రష్యా సహాయ సానుభూతులుకూడా వుంటవని తెలుస్తున్నది. కాశ్మీర్ ప్రశ్న కారణంగా రెండుకోమిని యన్నలో కమ్యూనిజవ్యాప్తి జరుగకుండా చేయాలని ట్రూమన్ అట్లీల ప్రయత్నం. కాశ్మీర్ వ్యవహారంలో వారు చొరవచేసుకొనుటకు కారణం అదే. ఇది మొన్న యిండియా, పాకిస్థాన్ ప్రధానమంత్రులకు వారువ్రాసిన వుత్తరముల వలననే స్పష్టమైంది. గిల్గిత్ రష్యా, అఫ్ఘనిస్థాన్, చైనా, యిండియా, పాకిస్థాన్ సరహద్దులకుమధ్య అతి కీలకస్థానంలోవున్నది. మిలిటరీదృష్టిలో యిది అతి ప్రాముఖ్యతకలిగివున్నదని మనకు తెలుసు. ఇంకా, లియాకత్ అలీఖాన్ మాస్కో ప్రయాణానికి మరింత ప్రాముఖ్యత యివ్వబడుతున్నది. గిల్గిత్, అఫ్ఘనిస్థాన్‌లవిషయం మార్షల్ స్టాలిన్‌తో లియాకత్ అలీఖాన్ చర్చించగలడని అనుకొంటున్నారు.

మాస్కో సర్వసేనానులలో మరొక ముఖ్యమైన విషయం అచ్చట పాకిస్థాన్ రాయబార కార్యాలయాన్నేర్పరచడం. పాకిస్థాన్, రష్యాల మధ్య యింత సుహృద్భావం ప్రదర్శిత మౌతున్నప్పుడు కరాచీ, మాస్కోలలో యీవారి రాయబార కార్యాలయాలనెందుకు నెలకొల్పుకోలేదో జమీన్ రైతు పాఠకులకు ఆశ్చర్యం కలిగించవచ్చు.



## 'లైలామజ్ను' చిత్ర సమీక్ష

భరణీవారి ద్వితీయచిత్రం "లైలామజ్ను" సర్వాంగ సుందరంగా తయారైంది. ఈనెల 25 తేది ఆదివారంనాడు మద్రాసు 'న్యూటోన్' లో ప్రివ్యూ యిచ్చారు.

'టెక్నిక్' విషయంలో ప్రత్యేకతవుండటమే మొదలుపెట్టినదిమొదలు ఒకసేపకుపుతో హిందీ చిత్రంలోలాగు విసుగెత్తించకుండా, సినీదాన్ని కూడా కలిసింది శ్రేష్ఠతులహృదయాలను రంజింపచేయగలగడం, అనుకరణ కన్పిస్తున్నప్పటికీ, సీమను బందుచేసే మంచిసంగీతం,-లలితా పద్మినుల నృత్య లాలిత్యమూ, ఈచిత్రంలో ఆకర్షణీయమైన అంశాలు. దర్శకుడు రామకృష్ణ తానే ఎడిటింగు కూడా నిర్వహించాడు. ఇతనికి మంచిభవిష్యత్తు గోచరిస్తున్నది. యీహాశక్తిని పెంపొందించుకొంటూ మరింతశ్రద్ధతో కృషిచేస్తే రామకృష్ణ మంచి దర్శకుడు కాగలడని మానమ్మకం. రంగాగారి ఫోటోగ్రఫీ రమ్యంగావుంది. శబ్దగ్రహణంమటుకు తృప్తికరంగాలేదు.

పాత్రధారులందరూ సరిగ్గైనపాత్రలలో ఇమిడిపోయారు.

—8 రవ పేజీలో

ప్రభుత్వం కావాలని ఏర్పాటుచేసిందట. నెహ్రూ వాషింగ్టన్ పోయినప్పుడు కాశ్మీర్ సమస్య విషయమై ట్రూమన్ అధ్యక్షుడితో సంప్రతింపులు జరపగలడని యిచ్చట అనుకొంటున్నారు.

★

ముస్లిం కాందిశీకులపట్ల భారత ప్రభుత్వ తీవ్రవిధానానికి నిరసనగా గతసోమవారం కరాచీ వస్త్ర దిగుమతిదారులు, హోల్‌సేల్ వ్యాపారస్తుల సంఘం భారత వస్త్ర బహిష్కరణ దినోత్సవంజరిపారు. భారత వస్త్రాలు, నూలు కాల్చివేయబడింది. భారత వస్త్రశవోత్సవాన్ని కూడా జరిపారు. ఈ వుత్సవాన్ని పైసంఘాల ప్రముఖవ్యక్తులువహించారు. ఉత్సవం వెనుకఒంటెలబండ్లు. మొదటి బండిపై ఒక శవవాహనము. దానిపై "హిందుస్థాన్ కపడేకిఅర్థి" భారత వస్త్రదహన సంస్కారమని పెద్దఅక్షరాలతో వ్రాసిన బోర్డుతో వుత్సవం సాగిపోయింది. ఉత్సవం పోయేదారిలో అచ్చటచ్చట యిండియా గుడ్డలను తగలబెడుతూవచ్చారు. భారతదేశ గుడ్డలను, నూలును తగలబెట్టడంతో సభ ప్రారంభమయింది. ఈవిషయంలో సామాన్య ప్రజల అభిప్రాయ మెలావుందో తెలుసుకొనుటకు జమీన్ రైతు విలేఖరి వుత్సవంతో కూడా వెళ్ళాడు. పేదవారు, చిన్నవ్యాపారస్తులు యీసభ జరుపుటకు, గుడ్డలను, నూలును తగలబెట్టుటకు పూర్తిగా విముఖులు, ఈ వస్త్రబహిష్కరణోద్యమానికి వెనుకవున్న భాగవతాన్ని గూర్చి ఒక గుడ్డల వర్తకుడు నాకువ్రస్తావించాడు, అతివిచిత్రంగా చెప్పాడు. భారతదేశంలో తయారయ్యేవస్త్రం నిషేధించినా కొంత కాలం ఇటీవలజరిగిన వుభయ డొమినియన్ల సమావేశంలో భారతవస్త్రం ఎక్కువగా దిగుమతిచేసుకొనుటకు పాకిస్థాన్ అంగీకరించింది. నాదగ్గర యిప్పటికే [illegible] గుడ్డ నిల్వవున్నందున, యింకా ఎక్కువగుడ్డ దిగుమతి కాకుండవలెను;

—8 రవ పేజీలో

మరిచారా?
మర్ల వచ్చాయి!
* * *
మంచి మంచి పింగాణీ
ప్లాస్టిక్ – ఎనామిల్ – సామానులు
అన్నిరకాల లాంతర్లు
ఎందుకండీ వివరాలు?
కొత్తకొత్త రకాలన్నీ వున్నవి.
రండి – చూడండి
ధరలు విచారించండి – కొనండి.
నసీమ్ స్టోర్సు
[ టవున్ పోలీసు స్టేషన్ ఎదుట ]
నెల్లూరు


## కావలి డి॥ ము॥ కోర్టులో

*S.C. 534 of 35 E.P. 323 of 47*

చీకటి రాఘవరెడ్డి, ఆ రంగారెడ్డి మైనరైనందున సెక్షను పరించు అన్న రాఘవరెడ్డి (గార్డియన్) కుడు మిల్కు మజరా మాలకొండ్రాయుడు పాళెం తా॥ కోవూరు ... —వాది.

(౨) మైలవరపు ఆదినారాయణయ్య — కలిదేకు —ప్రతివాది.

యీక్రింది పట్టాదాఖలా శేటు మైలవరపు పిచ్చయ్య తాలూకు స్థిరాస్తిని తే 17–10–1949 దిన కావలికోర్టుయెదుట వేలంవేయబడును.

—ఆస్తి పట్టీ—

నెల్లూరుజిల్లాసబ్ రిజిస్ట్రారు డిస్ట్రిక్టుయిలాకా బుచ్చిరెడ్డిపాళెం సబురిజిస్టరులో చేరిన కోవూరు తాలూకా కుడుమెల్కమజరా మాలకొండ్రాయుడుపాలెంలో: శేటు పిచ్చయ్యతాలూకు నె 50 రు పట్టా కోరు తీరువాస్తి మాగాణి సర్వే నె 127/1 రు యం 12–70 ట్లు. నె 189 రు పట్టామాగాణి సర్వే నె 126 రు యం 9–8 ట్లు పెరకి యం 21–78 ట్లులో మధ్య యం 1–50 ట్లుకు హద్దులు: [తూ] నల్లి రామయ్యభూమి [ద] వేమూరు సుబ్బయ్య భూమి [ప] గున్నంరెడ్డి చంద్రారెడ్డిభూమి [ఉ] మాలంరెడ్డి సుబ్బారెడ్డిభూమి. యీహద్దులలోని యం 1–50 ట్లు. పర్తారుపాటు రు 2000/– లు.

—వేలం తే 17–10–49 ది.

—ఎం. వెంకటనారాయణయ్య, వాదిప్లీడరు.

## రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

*E. P. 72 of 49 S. C. 197 of 42*

M.A H. అబ్దుల్ రజాక్ సాహేబు –D.H

పులపకూరి కోటయ్య ... —J. Dr.

యీనెంబరు దరఖాస్తు సొమ్ము రాబట్టుకొనుటకుగాను ప్రతివాదితాల్లూ యీదిగువ పెద్యూలు దాఖలా వెంకటేల్లు తే 27–10–49 దిన తూర్పు గోదావరి జిల్లాకోర్టు శ్రీ సెంట్రల్ నాజరుగారి ఆఫీసువద్ద 10 గం॥ల లగాయతు బహిరంగముగా వేలము వేయబడును. గాన పాడుకోదలచినవారు హాజరై పాడుకోవచ్చును.

— షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా ధవళేశ్వరం గ్రామంతాలూకు నె 163 / 5 రు యీనియర్ నెంబరుగల పెంకుటింటికి హద్దులు: [తూ] రోడ్డు [ద] రోడ్డు [ప] సంకు వెంకన్న గారు [ఉ] ఎలమంచిలి భీమన్న. యీహద్దుల మధ్యస్థమైన పెంకుటిల్లు. పర్తారుపాటు రు 700/- లు. యిదివరకు వ్రైకాలు ఏమీలేవు.

మక్కపల్లి సూర్యనారాయణ.
డిక్రీహోల్డరుతరఫు వకీలు.


ఈదఫా చదువండి
ఏజంట్లకు ఎక్కువ కమీషన్ యిచ్చుటేగాక
15 పర్సెంట్లు బోనసుకూడా యిచ్చెదము
దిస్టర్లింగ్ జనరల్
ఇన్సూరెన్సు కంపెని
లిమిటెడ్
హెడ్డాఫీసు — న్యూఢిల్లి
బ్రాంచి ఆఫీసు — 10, లింగిచెట్టివీధి, మద్రాసు
*
యీ కంపెనీలో ఏజంట్లుగా పనిచేయగోరువారు వెంటనే వాకబుకువచ్చి వివరములు తెలుసుకోండి.
పి. శంకరరెడ్డి చీఫ్ ఏజంటు
146, యద్దలవారివీధి, నెల్లూరు



గరం - గరం
ఉద్యోగులు హుషారుగా పనిచేయాలంటే
విద్యార్థులు బుద్ధి కుశలతకలిగివుండాలంటే
కష్టజీవులకు శక్తి తగ్గకూడదనుకుంటే
రండి
ఇందిరా భవన్
మిలిటరీ కాఫీ–భోజన హోటల్
దారకాసు — నెల్లూరు.


## అమలాపురం డి॥ ము॥ కోర్టులో

రాజవోలు డి॥ ము॥ కోర్టు ఫయిల్
స్మాల్ నె 255 / 1936 రు.

శ్రీ పిఠాపురం మహారాజావారు —వాది.

చింతలపూడి వెంకయ్య ... —ప్రతివాది.

యీనెంబరు 1.వ ప్రతివాదితాలూకు వేలపు యిస్తిహారు దాఖలా పశువుల్లంక గ్రామంతాలూకు జప్తు స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 31–10–49 తేది పగలు 11 గం॥కు వేలం కాబోవుచున్నది. సదరు వేలంలో పాడుకోనేవారు సదరు తేదిన పాడుకొనవచ్చును. వేలపుఆస్తి తబిశీల్లు వాదిఅడ్వకేటుగారి ఆఫీసులో వుచితంగా యివ్వబడును. వేలపు ఆస్తివివరం. జిరాయితీ రీసర్వే నె 9/1 రు శివాయి యం 2–11 ట్లులో పడమర వైపు యం 1–5½ ట్లుకు హద్దులు:- [తూ] చింతలపూడివారిభూమి [ద] శ్రీ గవర్నమెంటువారి వేలపులంక [ప] చింతలపూడి నారాయణస్వామిభూమి [ఉ] శ్రీ గవర్నమెంటువారి వేలపులంక. యీహద్దులమధ్యస్థమైన యం 1–5½ ట్లు భూమిన్ని, నానాఫల వృక్షములున్నూ—

మంత్రిప్రగడ బాలకృష్ణమూర్తి,
వాదితరఫుఅడ్వకేట్.


నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.



పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మామందుఅమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధినుండి విముక్తులచేస్తుంది. దిగులుపడవలసిన అవసరంలేదు వారం మందు రు 7–0–0
డాక్టర్ బొమ్మా కేశవులు.
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.


# డాలర్ - పౌండు - రూపాయ

—:0:—

## మన రూపాయ విలువ తగ్గింపువలని సాధక బాధకాలు


శ్రీ పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి
ఎం. ఏ. ఎల్. ఎల్. బి: ఎఫ్. ఆర్. ఇ. ఎస్. (లండన్)


ప్రపంచ సంగ్రామం ఐరోపాదేశాల ఆర్థిక వ్యవస్థను తారుమారు చేసింది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజానీక జీవనవ్యయం హెచ్చు కావడంతో నలిగిపోయారు. ప్రభుత్వ వ్యయం విపరీతంగా పెరిగింది. ప్రభుత్వ బడ్జెట్లు, కుటుంబ బడ్జెట్లు ఎగుడుదిగుడుగా మారినవి. ప్రభుత్వ ఋణాలు పరిమితిని మించిపోయినవి. విదేశ వ్యాపారం కుంటుపడింది; బంగారు నిల్వలు క్షీణించి పోయినవి. దిగుమతి అయ్యేసరుకుల అవసరమైన కరెన్సీగాని బంగారంగాని లేకపోయింది. దేశీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు కావలసిన సామగ్రికి ధనానికి కొరత ఏర్పడింది. అమెరికా దేశపు సహాయం తప్పితే గత్యంతరం ఏమి లేక పోయింది. ఐరోపా ఖండానికేగాక, ఆసియా దేశాలకుగూడా అమెరికా ఆర్థిక సహాయం అవసరమైంది. పశ్చిమ ఐరోపా దేశాలకు మార్షల్ ప్రణాళికద్వారా అమెరికా ఆర్థిక సహాయాన్ని స్తున్నది. ఆసియా దేశాలకుగూడా కొన్ని పథకాలను తయారుచేస్తున్నారు.

ఇంగ్లండు మొదలైన స్టర్లింగుదేశాలు (పౌండు షిల్లింగులు చెలామణిలోవున్న దేశాలు) ద్రవ్యోల్బణము, బంగారు నిల్వల క్షీణత, ఋణాలు, అధిక వ్యయం, నిరుద్యోగం, విదేశవ్యాపార దుర్బలత్వం వగైరా క్లిష్టసమస్యల్లో చిక్కుకొనిపోయి గత్యంతరం లేక తమస్టర్లింగు (పౌండు) విలువను తగ్గించుకోవలసి వచ్చింది. ప్రతిదేశానికి డాలర్ తో అవసరం జాస్తి అయిపోయింది. కాని డాలర్ ఎక్స్చేంజి తగినంత లభించే వీలులేక పోయింది. అమెరికన్ సరకులు కొనాలంటే డాలర్లుఅవసరం. మనం అమెరికాకు తగినన్ని సరకులు అమ్మనిదో, మనం అమెరికానుండి కొన్న సరకులకు డాలర్లు సరిపోవు. మనం అమ్మే వస్తువులకంటే అమెరికానుండి కొనే సరకుల విలువ ఎన్నోరెట్లు ఎక్కువ. కాబట్టి మనం బంగారు ద్వారానో డాలర్ల ద్వారానో అమెరికన్ సరకుల కొనుగోలు సరిదిద్దుకోవాలి.

పశ్చిమ ఐరోపాదేశాలకు ఆసియాదేశాలకు అమెరికా ధనాగారం, ధాన్యాగారం, కార్ఖానా అయిపోయింది. రెండవ ప్రపంచ మహాసంగ్రామ విషఫలితాలలో ఇది ముఖ్యమైంది. డాలర్ లేందే ఏదేశం ఏ కార్యక్రమాన్ని కొనసాగించలేని దురవస్థ ఏర్పడింది. డాలర్ ప్రభావంతో అంతా నాటకంఅనేది స్పష్టమైనది. డాలర్ లేని దేశం దౌర్భాగ్య దేశమనడం అతిశయోక్తిగాదు. ఈ డాలర్ నాటకంతో అమెరికా పశ్చిమ ఐరోపా దేశాలను ఆసియాదేశాలనూ తన పలుకుబడిలోకి త్రిప్పుకొనేసదుపాయాలు, ఆకర్షణలు చేస్తున్నది. పశ్చిమ ఐరోపాఖండంలో అములుపరచబడిన మార్షల్ పథకం దీనికి ప్రబల నిదర్శనం.

బ్రిటిష్ కోశాంగమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు తే 17 ది లండన్ నుండి స్టర్లింగు విలువ తగ్గింపును గురించి ఒక దీర్ఘ ప్రకటన చేశారు. పౌండువిలువ నూటికి 30 రెట్లు తగ్గింపుచేయబడింది. ఇంగ్లండుదేశపు ఆర్థికవ్యవస్థ విషమపరిస్థితులనుండి బైటపడేటందుకు స్టర్లింగుమారకపు రేటులో మార్పు అత్యవసరమనేది విశదమైంది. తన విదేశవ్యాపారము ప్రస్తుత క్లిష్టపరిస్థితులనుండి బైటకొనేందుకు పౌండువిలువ తగ్గింపు ఏవిధంగా తోడ్పడగలదనేది విపులీకరింపబడింది. ఇంగ్లండుదేశపు సరకులు ఇదివరకటిగా డాలర్ దేశాలకు ఎగుమతి చేయడం ప్రధాన సమస్యగా మారింది. ఈ అధిక ఎగుమతులద్వారా డాలర్లు ప్రోగుచేయడానికి వసతి కలుగుతుంది. పౌండువిలువ తగ్గింపువలన, ఎగుమతులమీద ఎక్కువ ఆదాయం, దిగుమతులమీద నష్టం. కాబట్టి ఎగుమతులు వీలైనంత హెచ్చుచేసుకోవడం, దిగుమతులు వీలైనంత తగ్గించుకోవడం స్టర్లింగు, రూపాయ దేశాలకు ఒక జాతీయసమస్య. ఇంగ్లండుతోగూడ అనేక దేశాలు తమ కరెన్సీవిలువను తగ్గించుకొంటూ ప్రకటనలుచేశాయి. భారతప్రభుత్వంకూడా 19 తేది రూపాయయి విలువను తగ్గిస్తూ ప్రకటన గావించింది. దేశాలన్నీ అంతర్జాతీయ ద్రవ్యనిధి వారి సలహాతోనే తమ నాణెముల విలువలు తగ్గించుకోవడం జరిగింది. ఇండియా పై నిధిలో సభ్యత్వాన్ని స్వీకరించియుంది.

భారతప్రభుత్వం రూపాయ విలువను యింత ఆకస్మాత్తుగా ఎందుకు తగ్గించవలసివచ్చింది? మన విదేశవ్యాపారం ముఖ్యంగా స్టర్లింగుదేశాలతోనే. స్టర్లింగుదేశాలన్నీ స్టర్లింగువిలువను తగ్గించుకొన్నప్పుడు రూపాయవిలువను మార్చకుండగలగటం దుర్లభమైపోయింది. ఇట్లా మార్చనియెడల మన విదేశ వ్యాపార వ్యవహారాల్లో కొన్ని క్రొత్త చిక్కులు తలఎత్తడం తథ్యం. పౌండువిలువ ఎన్నిరెట్లుతగ్గించారో, మనరూపాయవిలువకూడా అంతేతగ్గించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సహకారం స్టర్లింగుదేశాలకు ఎంతఅవసరమో మనకూ అంతఅవసరం. ద్రవ్యనిధివారున్నూ రూపాయ విలువ తగ్గించడం శ్రేయస్కరమనే సలహానే యిచ్చారు. ద్రవ్యనిధి ఋణాలకూ ఇండియా, ఇంగ్లండూ మొదలైన దేశాలెన్నో లోబడియున్నవి.

కాని భారతదేశానికి రూపాయవిలువ తగ్గింపువల్ల నిజంగా లాభమా? ఇంతకుపూర్వం మన రూపాయవిలువ 30 అమెరికన్ సెంట్లు. (100 సెంట్లు ఒకడాలర్) ఇప్పుడు రూపాయవిలువ 21 సెంట్లకు తగ్గించబడింది. అనగా మన రూపాయ విలువ నూటికి 30 రెట్లు తగ్గిపోయింది. పౌండు పరిస్థితిఅంతే. పారిశ్రామికంగా ఔన్నత్యదశలో వున్న ఇంగ్లండు మొదలైన ఐరోపాదేశాలకు తమ పారిశ్రామిక సరకుల ఎగుమతులద్వారా పౌండు విలువ తగ్గింపు ఆదాయకరమైనపుడు. వ్యవసాయ ప్రధానమైన భారతదేశానికి రూపాయ విలువ తగ్గింపు ఎంతమాత్రం లాభకారి కాగలదు? మన ఎగుమతులు ఎక్కువయ్యే అవకాశాలెంతవరకున్నవి? ముడిసరకుల ఎగుమతులతో ముడిపెడుతున్న మనవిదేశవ్యాపారం ఈమార్పువలని సత్ఫలితాలను పొందేనాడనలు తొత్తిగాలేవనే భావించాలి. యుద్ధకాలంలో మన టీ వగైరా మార్కెట్లను కొంతకొంత యితరదేశాలు స్వాధీనపరచుకొన్నవిగదా.

మన దిగుమతులు నిర్ణీతమైన విధానంలోనే సాగుతున్నవి. కంట్రోళ్ళక్రిందనే దిగుమతులు వస్తున్నవి. డాలర్ ఏరియానుండి భారతదేశానికి సంవత్సరానికి సుమారు వందకోట్ల రూపాయల విలువచేయగల సరుకులు దిగుమతి అవుతున్నవి.

—కొరవ 8 వ పేజీలో

# విమర్శలు - విశేషాలు

అణుబాంబు అతి రహస్యం బట్టబయలై పోయినట్లు తెల్లవైంది. రష్యాలోకూడా కొన్ని వారాల క్రితం ఒక అటంబాంబు పేలిందని అమెరికా అధ్యక్షుడు బయటపెట్టేడు. అంటే ప్రపంచములో అటంరహస్యం ఒక్క అమెరికాకే గాదు, రష్యాకుగూడా తెలుసుననని భావం.

రెండవ ప్రపంచయుద్ధం అంతమయి నప్పటి నుండీ, ప్రపంచంలో మరొకసారి యుద్ధం రాకుండా నిరోధించను అవతరించిన ఐక్యరాజ్య సమితి పనిచేస్తున్నా, ప్రపంచం రెండు విభిన్న కూటాలుగా చీలిపోయి—స్పర్ధలు పెంచుకొని మూడవప్రపంచయుద్ధం వేడా లేపా అనే తీవ్ర వాతావరణాన్ని సృష్టించారు.

ప్రపంచంలోఏర్పడ్డ రెండు విరోధవర్గాలకు రష్యా, అమెరికాలు నాయకత్వం వహిస్తున్నవి. అటం రహస్యం తమ ఒక్కరికే తెలుసని అమెరికా యింతకాలంగా గాంభీర్యంవహిస్తూ, అట్లాంటిక్, పసిఫిక్ కూటాలలాంటి కూటాల చేర్పరచి ప్రపంచంలో తన ఆధిక్యతను నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నది.

హిరోషిమాపై అటంబాంబు పడినప్పటినుండి రష్యా ఆ రహస్యాన్ని తెలుసుకొనుటకు అప్పటి నుండి పరిశోధనలుచేస్తున్నది. దానిఫలితంగానే అది 1947 లోనే అటం రహస్యాన్ని తెలుసుకొన్నదట. ఈ పాటికి కొన్ని బాంబులు తయారు చేసికూడావుంటుంది. ఇది రష్యా అధికారయుతంగానే ప్రకటించింది.

రష్యాకు అటంరహస్యం తెలియడం ప్రపంచానికి ఒక శుభసూచకమేమో? అమెరికా కూటమి దేశాలు యిక మీదట నిర్భయంగా యుద్ధానికి కాలుదువ్వలేవు. దీనివల్ల అమెరికా, రష్యా సంబంధాలు కొంత బాగుపడవచ్చని మనమూహించవచ్చు—

ఈరెండు ప్రబలకూటములుఅటంబాంబులతో యుద్ధానికిదిగబడితే మానవజాతి మనుగడ తప్పదు. ఏమైనా దీనిఉత్పత్తిని నిరోధించడం, ఉత్పత్తిఅయినవాటిని జాగ్రత్తపరచడం అవసరం. దీనికి యిండియాప్రతినిధి సర్ బి. ఎన్. రావు యు. ఎన్. ఓ.లో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాడు: అణుశక్తి విషయాన్ని అనుమానాలకు కూటములనుండి విడదీసి, న్యాయస్థుల బాధ్యత కొప్పచెప్పడం సముచితమని ఇండియా ప్రతినిధి తీర్మానంలోని సారాంశమట. ఇలాటి కంట్రోల్ ఏదైనాలేనిదే ఏనాటికైనా అటంశక్తి వల్ల ప్రపంచానికి ముప్పుతప్పదు.

*** *** ***

మద్రాసుమీద అంధ్రులకెలాటి హక్కులేదని, దానిని ఆంధ్రరాష్ట్రంలో కలపడమా లేక ఛీఫ్ కమీషనర్ రాష్ట్రంగా చేయడమా కావడం టూ పదికొండుమంది రాజ్యాంగ పరిషత్తులోని తమిళసభ్యులు ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ వద్దకు ఒక రాయబారంనడిపారు. ఆ రాయబార వృత్తాంతం ఎలావుండినప్పటికి, ఆ పదకొండు మందిలో ఇండియన్ ఎక్స్ప్రెస్ అధినాయకుల దినపత్రికల స్వంతదారు, గుజరాతీ గోయంకాగూడా కలవడం ఆశ్చర్యంగావుంది. గోయంకా తమిళుడెప్పుడయ్యాడో మాకర్ధంగావడంలేదు. కామరాజనాడారు కరుణా కటాక్షంతో రాజ్యాంగ పరిషత్సభ్యత్వం లభ్యమైనది కాబట్టి తమిళత్వం ఆయనలో మూర్తీభవించినదేమో? ఏమైనా బిజినెస్ మేకర్ కదా!

*** *** ***

ఆంధ్రదేశం అధికవర్షాలు, విపరీత వెల్లువలవల్ల యింతకుముందు ఎరుగనంతటి విపరీత దల్బతిన్నది. పంటలు, పశువులు, యిండ్లు ఎంతోనష్టమయ్యాయి. ఈ నష్టాన్నుండి రైతులు, పేదలు కోలుకోడం చాలాకష్టం. ఇలాటి అసాధారణ పరిస్థితులలో పంటలు భూమి, పశువులుభూమి పన్నుల తగ్గించి రైతుకు రక్షణవుండదని రైతుకాంగ్రెస్ ఎంతో కాలంగా చెప్తున్నది. ఇతర దేశాల్లో రైతులకు యిలాటి రక్షణ లభిస్తున్నది. గుంటూరు కృష్ణాజిల్లా వరద బాధితుల సహాయానికి వెంటనే 35 వేలు మంజూరుచేసి, తక్కిన జిల్లాలకుగూడా విచారణ తర్వాత సహాయం చేయగలనని ఆర్థికమంత్రి వాగ్దానంచేయడం సముచితంగావున్నది. ఈ సహాయాన్ని నిజమైన బాధితుల కందజేయడంలో అధికారులు శ్రద్ధవహించవలసివుంటుంది.

## నెల్లూరు నడుమ్మల్లు

[౹౹ వ పేజీ తరువాయి]

"జమీన్ రైతు" రామకృష్ణారెడ్డికంటే ముందే చేస్తున్నదని పాఠకులు గమనించగలరు! మాకోర్కె ప్రకారం పెట్టుబడిదారీ వ్యవసాయంతో పెద్దాచివాళ్ళ, ధనికుడైన తన్నింపతించి పూర్వపు భారతదేశంవలెనే సమాన ప్రతిపత్తితో పొత్తుకలపడం చేయవలెనని, కులవృత్తులను నెల కొని పరిశ్రమలన్నీ వికేంద్రీకరణమై ప్రజాజీవితానికి ఉపకరించాలని, భారీపరిశ్రమలన్నిటిలో కార్మికులకు లాభంలోకూడా భాగం వుండాలని, దాంతో పట్టణ పాలక బాధ్యత జీవనాలు సమకూడగలవని మాఅభిప్రాయం. ఇదే రైతుకూలీ ప్రజారాజ్యమనే కాంగ్రెస్ ధోరణి. రామకృష్ణారెడ్డిగారి ఉపన్యాసాలు వింటుంటే అది కాంగ్రెస్ తత్వమో, సోషలిజమో, కమ్యూనిజమో, ఏదీ అర్థంకాని పెద్ద ఆవేశంతో కూడిన అరాకి అయోమయ విప్లవతత్వంగా వుంటుంది. కావున పాఠకులు ఈ విచక్షణను గమనించలేకపోతే, ముందు చాలా ప్రమాదాలున్నవి. ఇకముందు పత్రికాధిపతులేగాక పాఠకులుగూడా బాధ్యతగలిగి దేశాన్ని సేవించవలసి వుంటుంది. గాబట్టి వారివారి స్వార్థంకోసం గంతులువేసే అభ్యర్థులతోగూడా, ఆవేశపరులతోగూడా పిచ్చి గంతులువేయక నెమ్మదిగా ఆలోచించి నడవటం బాగుంటుంది. ఇదే "ప్రజారాజ్య" నికి మా జవాబు. పాఠకులకు మావినతి.

### జిల్లాబోర్డు ప్రెసిడెంట్

కాంగ్రెసు 41 మందిలో రామకృష్ణారెడ్డి పక్షమువారు 9 మంది, రెండవపక్షంవారు 32 మంది వున్నారు. రెండుపక్షాలు ఏకమైతే బాగుండును గాని ఈ రెండుకలహాలు దినదినం ఐక్యానికి బదులు దూరస్థులచేస్తున్నవి.

ఇక కేవలం రాష్ట్రకాంగ్రెసువారు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను దిగనాడి, కలుగజేసుకొని, నిరంకుశంగా ప్రవర్తిస్తేతప్ప, రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షుడుగా రాడు; రాలేడు. ఇక ఎవరిని 32 మంది కావాలంటారో అతన్నే అధ్యక్షుణ్ణి చేయవలసివుంటుంది. అందుకు భిన్నంగా రంగాగారు ప్రవర్తించరు. కాని దీనికి వ్యతిరేకమైన ప్రచారం మాత్రం రంగాగారిమీద కావలసినంత జరుగుతున్నది. అక్టోబరు 24 తేదినాటికి ఆ పర్యవసానం గూడా వింటారులెండి! —

* * *

ఈ 32 మందిగల పార్టీ సభ్యులలో ఎవరు అధ్యక్షుడా అనేది ఆలోచించవలసివున్నది. ఇందునుగూర్చి ఆలోచించి అంతఃకలహాలు లేకుండా చేయుటకు 5 తేదీన కాంగ్రెస్‌వారు సమావేశం కాబోతున్నారు. ఈ ఐక్యతాకృషికి గోపాలరెడ్డిగారి సహాయంగూడా అర్థించినందుకు ఆయనగూడా 5 తేది వుదయం నెల్లూరుకు వస్తున్నారు.

ఏదిఏమైనా యీ 32 మందిపక్షం ఏకాగ్రతంగా వుంటుందిగాని యిందులో చీలికలుండబోవని వూహించవలసియున్నది.

* * *

కోవూరు వెంకటకృష్ణారెడ్డిగారి కోపమాట!

కోదండరామిరెడ్డి, నీవు ఒకనాడు ప్రెసిడెంటుగా పోటీచేస్తారు. ఆ కథ అనాటితో సమాప్తం. తర్వాత పాయిఖాయీగావున్న కోదండరామరెడ్డిగారినిగూర్చి మీరాబాయి, మాకృష్ణ మహాప్రచారము ఒకవిధంగా పనిచేస్తున్నది. ఒకపేళ వుండేవుండవచ్చు. కాని నీకంటేకి, నమ్మకస్తుడు, నీతికొరకేగాక నిష్పక్షపాతుడైన తెలిసిన కొన్ని విషయాలగూర్చి మీరు కావలెనని కల్పించి దుష్ప్రచారం చేస్తున్నారు. నాయనా! నీలాటివారు లేకుండగూడదు. ఇంతటితో మావలెనే, ఇక్కడ మేలుకు నిరాశ్రయవిషయంలో మీరుకేసిన సర్వతే గబ్బుగొట్టిపోతున్నది. నీలాటివారు గూడా నాస్వార్థపరత్వంతో చెడిపోవడం మాకు సంతోషము యిష్టంలేదు.

### ఆత్మహత్య

27 తేది ఉ॥ 9 గం॥కు కావలి హైస్కూలు క్రింది తరగతుల లక్ష్మీనర్సారెడ్డి స్కూలు సమీపంలో 23 సం॥ వయస్సుగల పలుకూరు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు బావిలోపడి చనిపోయినాడు. ఆత్మహత్య అన్నారు. ఎందుచేతనో?

### విరేన్ లంగ్

వాలోపద్రవ సమయంలో వూపిరి పోయడానికి మన పెద్దఆసుపత్రిలోగూడా ఒక ఐరన్ లంగ్ వున్నది "ప్రతికియుండెను కీనన్సువంటనగుము" అనుకుంటూ—

దాన్ని పలికించిన డాక్టర్ లేడు, దాని బారిన బడిన పాపాత్ముడైన వాడుగూడా లేడు. ఇది మేలుకొలివుంటే మొన్న పిడుగుపడి చనిపోయిన అమ్మాయిని బ్రతికించుకొని వుండవచ్చునే అని దేవుడుగూడా అన్నాడట—

వుండేవాటిస్థితి యిట్లావుంటే మన ప్రభుత్వంవారు అమెరికానుండి యింకా ఐరన్ లంగ్‌లను విమానంమీద తెప్పిస్తున్నారు. లేని ఆసుపత్రులకు సరఫరా చేయుటకు—

ఓ పెద్దడాక్టరూ! ఇకనైనా దాన్ని గుడ్ ఆర్డర్లో పెడతావుగదా! గుడ్ మార్నింగ్ సార్!

### కేసరిపిండి

దౌర్భాగ్యపు పిండిఒకటి మన బజార్లకు దిగుమతయై మామూలుగా మనంవాడే పిండిరకాల్లో కలిసి లోపలకుపోయి ఆరోగ్యాన్ని చెడిచివేస్తున్నది. దానిపేరు కేసరి పిండియట (లాంగ్ ఫ్లవర్) 115 బస్తాల పిండిని మన హెల్తువారు ఆరెస్టుచేసి లాకప్‌లోవుంచియున్నారు. అప్పటికిమన హెల్తుశాఖకూడా పనిచేస్తున్నట్టుమనంఅనుకోవచ్చు.

### అవి—ఇవి

నాగయ్యగారి దీవెన్లతో, వరలక్ష్మిగారి ఆశీర్వాదంతో, మలయప్పగారి అధ్వర్యంలో, కళ్యాణశ్రీగారి రచనతో వీర ఝాన్సీలక్ష్మి నాటకం వి. పద్మావతి కన్యకతో 25 తేది. పురమందిరములో ప్రదర్శించిరి. శక్తికిమించిన కార్యమైనా రుచికరంగావున్నదన్నారు. సదస్సులు. కృషి సాహసం మెచ్చుకోదగింది. అభ్యుదయోస్తు.

* * *

కనుపూరుతిర్నాళ్ళ సంత గురువారంగాకుండా ప్రతి శుక్రవారం జరుగుతుందట—

* * *

26 తేది మంత్రి సంజీవరెడ్డిగారు శ్రీహరికోటకు వెళ్ళారట.

### పాకిస్థాన్ జాబు

( 4 పేజీతరువాయి )

వుండగా, బాగవున్న కారును అమ్మి, బాడుగకారు పెట్టుకొనుటకు ఎందువల్ల సమ్మతించాలో భారతప్రభుత్వం హైకమీషనరును సంజాయిషీ అడుగుతుందా? కారును అమ్మినారనుకోండి, ఏ ధరకమ్మినారు? అలా అమ్మదలచుకొన్న ప్రభుత్వ కచేరీలోవున్న కారు బాధ్యతలోతేని అమ్మగూడదా? అనవసరంగా టాక్సీకారుకు డబ్బు ఎందుకు ఖర్చుపెడుతున్నారు?


# అక్టోబరు 2

★

అభివందనాలు

అభిమానులకు — ఆదరణులకు — ఆగమనులకు
అనుభావ్యులకు — మిత్రులకు — అనుగుపాత్రులకు
చతుర్థ వార్షికోత్సవ దివసమున మా అభివందనాలు!

వెంకటగిరిహాల్

ట్రంకురోడ్డు — నెల్లూరు



# రూ 17,476 లు సంపాదించండి

** * * **

రూ 5_8_0 ల కొద్ది పెట్టుబడితోనే

మీరు ఏమిచేస్తున్నా సరే - ఎక్కడవున్నా సరే - విద్యార్థి అయినాసరే - వుద్యోగి అయినాసరే - వ్యాపారస్తుడైనా సరే - మగవాడైనాసరే - స్త్రీ అయినా - చిన్నవాడైనా - పెద్దవాడైనా మీరు అభిలషించేయడల పై నమోదుపరచిన మొత్తము మీరు సంపాదించవచ్చును. అనుభవము అవసరములేదు—

• వివరములకు వ్రాసి సంపాదనవిషయం తెలుసుకోండి •

ది మ్యూచుయల్ మనీసర్కులేషన్ సొసైటీ,

పోస్టుబాక్సు 656, రాయపేట— మద్రాసు 14.

# నెల్లూరు నలుచెరగుల్లో

—విమర్శకుడు—

## కమ్యూనిస్టుల అరెస్టు

### నెల్లూరు

27 తేదీ యీ క్రిందివారిని అరెస్టుచేసిరి. సోదా చేయగా కొందరివద్ద కొంత కమ్యూనిస్టువాఙ్మయం దొరికింది—

1. ఉండవోలు కృష్ణారావు, 2. ముత్తరాజు గోపాలరావు, 3. వేములపాటి అనంతరామయ్య-వకీలు. వీరివద్ద 40 పుస్తకాలుకూడ పట్టుకొనిరి. 4 ములుమూడి నారాయణరావు(వి.ఆర్. హైస్కూలు హిస్టరీటీచరు )5 గ్రిద్దలూరు పెంచెలయ్య (జిల్లా ప్రెస్ వర్కర్సు సంఘసభ్యుడు-ఆయన ప్రెస్ కంపోజిటరు) యితని 13 పుస్తకాలు స్వాధీనపెట్టుకొనిరి. 6. వారపరెడ్డి రామిరెడ్డి, (ఆయనే ప్రెస్ అధిపతి, ఆయనే ఎడిటర్, కంముకాని దాముద్రాపకారి) 7. యేల్చూరు వెంకటరామానుజంశెట్టి (ప్రభాత ముద్రాలయాధిపతి) 8. బద్ది రంగయ్య (పద్మాకమేనేజరు-రాష్ట్ర ప్రెస్ వర్కర్సు సంఘ సభ్యుడు, జిల్లా ప్రెస్ వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు) ఇతనివద్ద హైదరాబాద్‌లో ముద్రించిన "కోగంగి" అనేపుస్తకాన్ని పట్టుకున్నారు. 9. అరిగెల సుబ్బరామయ్య, 10. రఘురాం (ఈ సోదరులిద్దరు అవిధవులు) వీరింటిలో నిషేధించిన పత్రికా ప్రతులు 1944-45-46-47 సైళ్లు దొరికినవి. 11. షేకు రహీం (ఇతను యిదివరకు డాక్టర్ రామచంద్రారెడ్డి కాంపౌండరుగావుండిన వ్యక్తి) యితనివద్ద కొన్ని పుస్తకాలు దొరికినవి. 12. పి. వి. రమణయ్య కోర్టులో ప్లీడరు (గూడూరు, పాడలకూరు వగైరాచోట్ల చేయలేకుండా పంచిపెట్టిన పత్రాలు, కాపలి అరిగెల రాఘవయ్య ప్రెస్‌లో ముద్రించారని, అవి అరిగెల రఘురాం, సుబ్బరామయ్య, యితను పంచారనికూడా తెలుస్తుంది.) 13. యం. యం. కృష్ణమూర్తి (వండ్రి ధరణి పక్క కాళీపాడిఅమ్మతాడు) 14. ఏలూరు రామనాథం (వి. ఆర్. హైస్కూల్ డ్రిల్ టీచరు, కమ్యూనిస్టు చిత్రకారుడు కుమారస్వామిఅన్న) వీరివద్ద ఒకకమ్యూనిస్టుపుస్తకం దొరికింది. 15. కె. బాలకొండారెడ్డి (కనిగిరిపు రాడు, విద్యార్థి) ఇతనివద్ద 132 కమ్యూనిస్టుపార్టీ పుస్తకాలుండినవి. పుస్తకాలతో వెళ్లుతుండగా పట్టుకున్నారు. 16. కె. రామనారాయణరెడ్డి ఇతనివద్ద 11 పుస్తకాలు దొరికినవి.

రు 200 లు స్వంతపూచీ, రు 200 లు వంతున మనిద్దరిజామీనుతో పై 16 మందిని నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు 29 తేదీ విడుదలచేస్తూ వీరందరు రేపు 4-వ తేదీ కోర్టుకు హాజరు కావలసినట్లు వుత్తర్వుచేసెరి.

### కోవూరుతాలూకా

కోవూరు తాలూకాలో 27 తేది 14 మందిని అరెస్టుచేసిరి. అందులో తలమంచివారు 4 గురు, వూటుకూరివారు యిద్దరు, శేగుంటపాటివారు 7 గురు, మోడేగుంటవారు 1 — ఈ 14 మందిలో మొన్నటి జిల్లాబోర్డుసభ్యుడు కోన్నా కోటయ్య కూడా వున్నారు.

శేగుంటపాడు ప్రముఖగల్పా కమ్యూనిస్టులు పేదరం పిచ్చయ్య, స్వర్ణ పెద్దయ్యలు పోలీసులకు ఇక్కడికి రాలేదు కాబోలు!

### ఆత్మకూరు తాలూకా

ఆత్మకూరు తాలూకాలో మొత్తం 22 మందిని అరెస్టుచేసిరి. అందులో వాసిలివారు 4, నావూరువారు 10, నావూరుపల్లెవారు 5, చెన్నారెడ్డిపల్లెవారు 3, వున్నారు. వీరివద్ద కొన్ని నిషేధింపబడ్డ కమ్యూనిస్టు పుస్తకాలు పట్టుకొన్నారు.

### గూడూరుతాలూకా

గూడూరువాస్తవ్యులని చెన్నూరివాస్తవ్యులని అరెస్టుచేసిరి. వీరివద్ద కొంత నిషేధ కమ్యూనిస్టు వాఙ్మయం దొరికిందట.

## ముత్తరాజు గోపాలరావు

## కాంగ్రెసువాదా? కమ్యూనిస్టా?

ఏదైనా ఒక విషయం చెప్పదలచినప్పుడు, ఉన్న అభిప్రాయాలను చెప్పలేకుండా చాటుమాటున ప్రచారంచేసేవారికంటే వున్నమాటను స్పష్టంగా నిర్భయంగా ముందే పగలగొట్టినట్లు చెప్పడమే ఉత్తమమైనదిగా వుంటుంది.

మన గోపాలరావు కాంగ్రెసు వాడే! అయితే పోస్ట్రస్థం అతని. స్నేహితం కమ్యూనిస్టులతో; అతని ప్రచారం కమ్యూనిస్టులకు సంబంధించినది. అవసరమొస్తే వాళ్ళను అన్నివిధాలా సమర్థిస్తూ, సహాయంచేస్తాడు. నరకజ్యోతి గోడమీద ఇతను వ్రాశాడంటే కమ్యూనిస్టులకు సంబంధించినభాగమే ఎక్కువగా వుంటుంది.

జిల్లారైతుసంఘం కమ్యూనిస్టులచేతి నడిపబడేది ఇతనకు స్పష్టంగా తెలుసు. అట్లా తెలిసీ కూడా, 1946 ఫిబ్రవరి 24, 25 తేదీలలో ఆత్మకూరులో జరిగిన జిల్లా రైతుమహాసభలో తాను ఉపన్యసిస్తూ రైతుసంఘాలు కాంగ్రెసు అనుబంధాలుగా వుండకలదనిన రంగాగారిని దూషిస్తూ మాట్లాడిన భాగాలుచదవండి.

"...ప్రజల కోర్కెల అర్థం చేసుకోకుండా ప్రజాప్రభుత్వముల పై దాడివెడలడం కోరనీయం. రైతువుద్యమాన్ని చీల్చడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే మీ ఐక్యతాబలంతో వారి నెదిరించాలి. మిమ్ముల నెవ్వరూ అడ్డుపెట్టలేరు. రైతుసంఘాలు కాంగ్రెసుకు అనుబంధంగా వుండాలంటూ రంగాగారివాదు చెరకేళ్లు వేస్తున్నారు. రంగాగారు మొదటినుండి తన స్వార్థంకోరకు అనేకయుక్తులువేశారు. దీనికి కొంతమంది కాంగ్రెస్ వాదులు తాళంవేస్తున్నారు. రంగాగారివారు గాంధీగారికంటె ఎక్కువ సత్యా, అహింసల్లో నమ్మకమున్నవాడిలా ప్రవర్తించి ప్రయత్నిస్తూ తంటాలు పడుచున్నారు. కరువు కాటకాల్లో వేలాదిప్రజలు విశాఖలో మరణిస్తుంటే ధాన్యం అమ్మవద్దని, విపరీతమైనధరలు కావాలని వాదించే ఈస్వార్థపరుడు ప్రజానీకాన్ని కరువు కాటకాల్లో నుండి రక్షించాలని పనిచేస్తున్న దేశభక్తులను దేశద్రోహులంటున్నారు. ఈఅరుపుల మీద లెక్కచేయక ఐక్యతతో ముందుకుసాగండి"

పైఉపన్యాసం కమ్యూనిస్టులు ప్రకటించిన ప్రజాశక్తి 116 వ ప్రచురణలోచూచిన తెలియగలదు. ఈ ఉపన్యాసాన్నిబట్టి గోపాలరావుగారి ధోరణి మీకు అర్థంకాగలదు.

••• ••• •••

ఈ విధంగా గోపాలరావు ధోరణి చర్యలు వుంటే అవి గమనించకుండా కాంగ్రెస్ లో బాధ్యతగల లక్ష్యైన రామకృష్ణారెడ్డి, కలిపిచ్చి ఆవేశంతో గోపాలరావును విడిచిపెట్టమని ప్రధానికి టెలిగ్రాం యిచ్చాడనీ, ఎట్లయినా ఇతన్ని వదిలిపెట్టిస్తాంచూడమని కోర్టువద్దఅంతా గలభా చేయడము ఏమంత మంచిపనికాదు. ఈమధ్య గోపాలరావు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగిరి రామకృష్ణారెడ్డికి యిప్పించాలని ఆయనకాలులో ప్రచారం చేస్తున్నాడు. అదే రామకృష్ణారెడ్డి ఉబ్బిపోవటానికి కారణం. దీన్నిగూర్చికూడ మరొక చిన్న యితిహాసం వున్నది.

కోదండరామిరెడ్డిగారు ప్రెసిడెంటుగా వుండకూడదని చెప్పేవాళ్లు తాలూకేవాళ్లలలో యీ గోపాలరావుకు సంబంధించినది ఒకటి. వనక కోదండరామిరెడ్డి జి॥ బోర్డు ప్రెసిడెంటుగా వుండగా ఏదో ఒక వ్యక్తికి సంబంధించిన కాగితాన్ని ఆ వ్యక్తి గోపాలరావుగా సంతకం చేయకొని ఆ పనిని కోదండరామిరెడ్డిచేత గోపాలరావు తన పలుకుబడి ఉపయోగించి చేయించుకొన్నాడనీ, ఆ వ్యక్తి, గోపాలరావూ, ఏవిధంగా బాలునిపడింటే గెలిపించాడా కోదండరామిరెడ్డి చేతనే, కోదండరామిరెడ్డి మీద ఒకదాన్ని వున్నదనికూడా పాఠకులు గమనింతురుగాక. ఇందులో ఆ కేసు గోపాలరావు మీద వెళ్లవలెనుగాని కోదండరామిరెడ్డిమీద మోపడం ఈ సందర్భంలో తప్పుగదా? కావున జిల్లాబోర్డు పత్రికల సందర్భంలో గోపాలరావుకు కమ్యూనిస్టు సంబంధం వున్నదని జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు వ్రాసిన ఆక్షేపణలలో తప్పేమున్నది? అయితే గోపాలరావు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడా? లేక సానుభూతిపరుడా? అనేది పెద్దలు తేల్చవలసిన ధర్మసూక్ష్మ విషయాలు. రంగాగారే తేల్చడం మంచిది.

## "ప్రజారాజ్యం"—అసత్య ప్రాతలకు జవాబు

తిట్లువేరు . విమర్శలువేరు. విమర్శకు ప్రతిధ్వని, విమర్శ కావలెగాని తిట్లకు అవసరములేదు. మామూలు బజారు మనిషిని రచ్చకెక్కిస్తే ఇంతకంటె పదవేలింతలు అసభ్యంగా, అసహ్యంగా, అమానుషంగా తిట్టగలడు. అది పాఠకులు గమనింతురుగాక.

22-9-49 తేది ప్రజారాజ్యంలో "జమీన్ రైతు" ను గూర్చి వ్రాసిన అసభ్యపు వ్రాతలకు జవాబు చెప్పనవసరము వుండదు. అయితే కొన్ని ముక్కలు:-"జమీన్ రైతు" ధనవంతులకొప్పుడూ లొంగలేదు. ధనానికెప్పుడూ దాసిలాగలేదు. ఇందుకు నిదర్శనం 1937 ఎన్నికల్లో జమీందార్లనుసమర్థిస్తే లక్షలాదిధనం సంపాదించివుండవచ్చు, ఇక "ప్రజారాజ్యం" దృష్టిలో ధనవంతులు ఇచ్చే పాలికావీసాలకు తల ఒగ్గవలసిన జాతకం "జమీన్ రైతు" ది పట్టలేదు, ఇక పట్టబోదు. కష్టదినాలు గడచినవి. దానికాళ్ళమీద అది నిలబడ్డ యీదినాళ్లలో అట్టిదౌర్భాగ్యానికి పాల్పడవలసినఅవసరంలేదు. అయితేఈ "ప్రజారాజ్యం", వారి ముఠావారి దృష్టిలో తమ దుష్కార్యాలకు అడ్డువచ్చే ఏ ఒకరిద్దరు ముగ్గురో ధనవంతులనీ, తక్కినవాళ్ళు ధనవంతులుకాదనీ వీరి దృక్పథం. మాదృష్టిలో ధనవంతులనే వారంతా ఒకేరకమనీ, ధనికతత్వాన్ని ద్వేషించవలెగానీ, ధనికులను ద్వేషించరాదనేది మాఅభిప్రాయం. అదే గాంధీగారి సిద్ధాంతంకూడా. అది రామకృష్ణారెడ్డి గారూ, "ప్రజారాజ్యం" గమనిస్తే మాటి మాటికీ యీ పిచ్చివ్రాతలు వ్రాయరని మాభావం.

తాను సమర్థించే వాళ్ళంతా నీతిపరులని ఇతరులు సమర్థించే వాళ్ళంతా అవినీతిపరులనీ, ఈ పత్రిక, రెడ్డిగార్ల అభిప్రాయం. ఈయన కుల దేవతయైన, ఈయన పూజిస్తున్న గురువుగారయుడుగారిలాంటి నీతిపరుడైన వ్యక్తి లే ఇందుకు నిదర్శనం. వారి దెబ్బ వీరి జిల్లాబోర్డు అధ్యక్ష ప్రచారాలకు ఉపయోగపడడమే ఇందుకునిదర్శనం. "జమీన్ రైతు"కు స్వయంగా జిల్లాబోర్డులుగానీ, కాంగ్రెస్‌లో బాధ్యత పదవులుగానీ ఆశించవలసిన ఉద్దేశ్యమూలేదు, ఆ ప్రయత్నమూలేదు. అందువలన రామకృష్ణారెడ్డిపలె స్వార్థంకోసం ఏదో ఒకపిచ్చి ఆవేశంలో పడవలసిన అవసరంలేదు. జిల్లాను ఒడుదుడుకులు లేకుండా న్యాయ పరిపాలనా విధానంలో నడిపించవలెననే అభ్యుతే "జమీన్ రైతు" దృష్టిలో వున్నదిగానీ, అన్యం కాదు. ఈ వాటివైనా, రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పత్రికాభ్యాసాన్ని తాను వదలుకొని రామస్వామిరెడ్డిలాంటి రాజారాం రెడ్డికివ్వ జిల్లాబోర్డు అధ్యక్ష పదవి తాను కోరడానికంటే కాంగ్రెస్‌లో నిజాయితీ పరులైన బేజవాడ రెడ్డి రామానుజరెడ్డిగార్లవంటి వ్యక్తికివ్వ, కాంగ్రెస్ అధ్యక్షపదవి కావాలకోరాంతమ ఏ విషయ రాజకీయాలలోనివంటి వ్యక్తితో సమర్పించి, కొవ్వుకాసే వ్యక్తి గాంధాలకే ప్రాధాన్యమిచ్చే వెంకటకృష్ణారెడ్డివంటి వారితో కలిసి తాను కేవలం నాలుగురాల కాంగ్రెస్ పత్రికల్లో "ప్రజారాజ్యం" సంపాదకుడుగా కొనసాగించుకొంటే ఆ నాడు తాను ఈ రెడ్డి విధానాలు, ఈపిచ్చి ఆవేశాలు, తాజాకార్యకరణ ప్రతిభాస్యం, ఈ స్వార్థ పరత్వాలు, దూరంగా తొలగి వివేక పరిస్థితులు బోధపడగలవు. అప్పుడు గానీ ప్రజారాజ్యంలోని వ్రాతలు న్యాయ ధోరణికి మారగలవు.

ఈలోపల దాని వ్రాతలంతా కాంగ్రెస్‌ను కూలద్రోయటానికి, అరాచకాన్ని విప్లవాన్ని తెరతీయటానికి, ప్రజాజీవితాలనుఒడుదుడుకుల్లో పడద్రోయడానికి దారితీయగలవుగాని, ఒకనీతి, ఒక న్యాయమూ, ఒకధర్మమువుండి సౌమ్య పరిస్థితుల్లో దేశంనడపడానికి ఉపకరించజాలవు. పాఠకులు ఈఉత్తమ న్యాయాన్ని గమనించలేకపోతే అరాచకంలో పడిపోతారనీ కొంత జీవితాన్ని గడుపజాలరు.

—కొరత 10 పేజీలో

## నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో

### O. P. No. 25 of 49

కంచర్ల వెంకటసుబ్బమ్మ —పిటిషనరు.


కంచర్ల సుబ్బారావువగైరా —రెస్పాండెంట్లు

1-వ రెస్పాండెంటు: కంచర్ల కోటయ్య కుమారుడు సుబ్బారావుకు ఈనెంబరుపిటిషనరు దావా పెద్యాలు ఆస్తిని స్వాధీనపర్చు కొనుటకుగాను పాపయరానా తెమ్మకొనుటకు పర్మిషన్ యివ్వవలెనని కోరుచూ పిటిషన్ దాఖలుచేయగా 1-వ రెస్పాండెంటుకు నోటీసులు ముట్టనందున తిరిగి నోటీసు అండ్ పబ్లికేషన్ నిమిత్తం 19-10-49 తేదికి వాయిదావేసియున్నారు. గాన సదరు పిటిషనును గురించి 1-వ రెస్పాండెంటుకు ఏమైనా ఆక్షేపణలువున్నచో వాయిదారోజు ప॥ 10 గ॥కు కోర్టువారి యెదుట హాజరై మనవి చేసుకోవలెను.

—వి. వి. సుబ్బారావు, పి॥ తరఫువకీలు.

"RESA"

డ్రై బేటరీ రేడియోలు



Rs. 215/- Nett.

(బేటరీతో సహా)

త్వరపడిమీఆర్డరునుబుక్ చేయండి

★

కృష్ణా & కో

Agents G.E.C. Radios

ట్రంకురోడ్డు - నెల్లూరు

గుంటూరు - గుండ్లకమ్మ రాజకీయాలు

# కాంగ్రెస్ పేరుతో అధికారాలు, పదవులున్నవారే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిజేశారు

జిల్లాబోర్డు యెన్నికలైపోయినాయి. ఫలితాలు మొత్తం యీవారంలోనే బయటపడతాయి. జిల్లా మొత్తంమీద 4, 5 నియోజకవర్గాలలోమాత్రమే కాంగ్రెసుకోటమి సంభవిస్తుంది.

ప్రజలకు కాంగ్రెసుయెడలనే భక్తివిశ్వాసాలున్నట్లు బుజువైంది. కాని కాంగ్రెసు పేరుతో అధికారాలు, పదవులున్న పెద్దలే కాంగ్రెసు వ్యతిరేకంగా పనిచేశారు. ముఖ్యంగా ఓటమికవచ్చిన నియోజకవర్గాలలో ఎందుకోటమిసంభవించింది? కాంగ్రెసు ప్రభుత్వాలపరిపాలనపై ప్రజలు యెంతటి నిరాశ, వైముఖ్యతకలిగి ఉన్నప్పటికీ కాంగ్రెసు ముసుగులోఉన్న ప్రజాద్రోహులు, అధికార పదవులుఆక్రమించిన పెద్దలకన్న ప్రజలకే జాతీయసంస్థయెడల హెచ్చు అభిమానాలున్నాయని చెప్పకతప్పదు. అయితే యీఎన్నికలలో జరిగినవాటకాలు-అంతర్నాటకాలు ప్రజలు యిప్పటికైన తెలుసుకోవడం అత్యవసరం.

కొన్నిఫిర్కాలలో స్వతంత్రఅభ్యర్థులు, యిదివరకటి వారికి డబ్బుతోకొనడం-డబ్బుకాకుండ కొన్నిఫిర్కాలలో కాంగ్రెసుప్రభుత్వపు పలుకుబడి, అధికారాన్ని ఉపయోగించి కొంతమంది కాంగ్రెసువారుతే స్వతంత్రఅభ్యర్థులకు బాసటగ

యీఫిర్కాను సృష్టించారు. [illegible] రేపల్లె ఫిర్కాలో గ్రామాలనుతీసి కలిపారు. ఈ ఫిర్కాకు ఒక జనరల్ స్థానం, ఒక రిజర్వుస్థానం. ఈఫిర్కాను రాజులకొరకే ప్రత్యేకించి సృష్టించారు. సెలక్షనలో రాజును కాకుండా యింకొకరిని, జైలుకుపోయి వచ్చిన సాహెబుగారిని కాంగ్రెసు సెలక్టుచేసింది. దీనిపైన వెంకటరాజుగారి నాయకత్వాన రాజులు కాంగ్రెసుపై తిరుగుబాటుచేశారు. మొదటినుండి కాంగ్రెసు వ్యతిరేకులైన పంతోలు మహమ్మదీయులను కలుపుకున్నారు.

క్షత్రియులైపుట్టినవాడల్లా క్షత్రియుడికే ఓటివ్వాలని కులపిచ్చ ప్రజల్లోలేపారు. రిజర్వుసీటుకు రజాకార్లనుండి ఒకరినితీసుకొని. పంతోలు మహమ్మదీయులను కలుపుకున్నారు. ఈవిధంగా రెండు వేల ఓట్లు సంపాదించారు. మరొకతా ఓట్లను వెంకటరాజుగారి పలుకుబడితో ఓట్లను కొనిపెట్టారు.ఒకవేళ జనరల్ సీటులోజైలుకుపోయివాని అభ్యర్థిని సెలక్టు చేసినందుకు అనుకుందామా అంటే ఆవలి అభ్యర్థికూడా అలాంటివాడే? ఇక

పెద్ద గాంధీటోపీలుపెట్టుకొని పనిచేసిన ప్రెసిడెంట్లున్నారు. ముఖ్యంగా యిలాంటి శక్తులను, పెంక

ప్రోత్సాహాలు, విపరీతంగా కాంగ్రెసు నాయకుని పోటీదారులను ప్రచారిస్తున్నారు.

[illegible]: జిల్లాకాంగ్రెసు ప్రెసిడెంటు మోటారువానలో రాజాగారుకూడ [illegible] వారు. సాయంకాలం 6 గంటలకే [illegible]

—కొరకు 7 వ పేజీలో

## రాజుగారుకోరినట్టు సెలక్షన్ల విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ చర్యలను విచారించవలసిందే-కానీ వాటితోగూడా జిల్లాబోర్డు ఎన్నికలలో రాజుగారి కాంగ్రెస్ వ్యతిరేక చర్యలు, గుంటూరు మునిసిపల్ ఛేర్మన్ ఎన్నికవిషయంలో జరిగిన కుంభకోణం గూడానిష్పాక్షికంగా విచారణజరిపాలనిప్రజలకోరిక

పనిచేశారు. కాంగ్రెసువారులమద్దతు లేకపోయినట్లయితే ఒక్కసీటులోగూడ కాంగ్రెసువ్యతిరేకులు వచ్చేవారుగాదు. కొన్నిఫిర్కాలలో జరిగిన తంత్రాలు, మంత్రాలుచెప్తాను—

* * *

దుగ్గిరాల:- ఇప్పుడేవచ్చిందివార్త. 90 ఓట్లతో కాంగ్రెసుఅభ్యర్థి పాతూరి నాగభూషణంగారు ఓడిపోయినట్లు. ఆవతలి సాహుకారు 20 వేల దాకా ఖర్చుపెట్టినట్లు వదంతి. ఎంతఖర్చుపెట్టినప్పటికి అంతటి చైతన్యంపొందినఫిర్కాలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం విచిత్రంగాలేదూ? సెలక్షన్ లోపం అనుకుందామా అంటేవిరకింగాను,ఏఆర్హతలో నాగభూషణం సత్యనారాయణగారికంటె తక్కువలో అర్థంగాదు. ఇక్కడనే మద్రాసు ప్రభుత్వంనుండి వాగ్దానాలు వచ్చినట్లు వార్త. అయితే యీజిల్లామంత్రి సంజీవయ్యగారు తన స్వగ్రామస్థులకు కాంగ్రెసుకే ఓటివ్వవలసిందిగా చెప్పారని తెలుస్తుంది. స్వంతఫిర్కాలో అనుసరించినవిధానం ఆఫిర్కాలో ఎందుకు అనుసరించలేదు? ప్రకాశం శ్రీరాములుగారుకూడ గట్టిగానే కాంగ్రెసు అభ్యర్థిని బలపరచడం జరిగింది. సెలక్షనపై ఎలాటివ్యతిరేకతలేదు. స్పష్టంగా వున్నచోటనే బయటపడి పనిచేయడం జరిగింది. జిల్లా మొత్తంపై ఒక కుట్రజరిగింది. ఆ కుట్ర ద్వారానే యీఫిర్కాలోకూడ ఓటమి సంభవించడం జరిగింది.

* * *

మాచెర్ల:- ఈఫిర్కా బహు చిన్నఫిర్కా! ఈఫిర్కాను సృష్టించడంలో మద్రాసుప్రభుత్వ స్థానికశాఖఅంతా పనిచేసింది. ప్రక్కనేవున్న పొన్నూరుఫిర్కా 30 వేలఓట్లు లక్షజనాభాతో వుంటే 7 వేల ఓట్లు 20 వేల ప్రజలతో

మహమ్మదీయుడు జైలుకుపోయివచ్చిన వాడుగదా! అతడికెందుకు క్షత్రియ ద్రోహులైన ఓటివ్వలేదు? సెలక్షన్ తనకులస్థుణ్ణి పెట్టలేదనేసాకులతో కాంగ్రెసువ్యతిరేకిస్తే శాసనసభ సెలక్షన్లలో రాజుగారిసెలక్షన్కు ఒంగోలు, బాపట్లతాలూకాల ప్రజలువ్యతిరేకించినా ఆఖరకు వారిని గెలిపించలేదా? ఈవిషయాన్నైతే న్యాయస్థితికి తెచ్చుకొని, క్షత్రియులు వ్యవహరించి ఉండవలసింది. వీరి చర్యమూలంగా, మైనారిటీ కులాలనుపట్టి పెట్టాలని కులద్వేషాలు జిల్లాలోప్రబలుతున్నాయి. ఈఫిర్కాలో వెంకటరాజుగారి కాంగ్రెసు వ్యతిరేక ప్రచారంతో తమ, తన కులస్థులకు ఇంకొకచోట స్థానంలేకుండా చేసుకొన్నారని చెప్పకతప్పదు.

* * *

బాపట్ల ఫిర్కా:- ఇక్కడగూడా వెంకటరావుగారి కాంగ్రెసు వ్యతిరేక నాయకులుగా పనిచేశారు. ఈ రెండు ఫిర్కాలలో కాంగ్రెసు శాసనసభ్యుడు వెంకటరాజుగారిదే కాంగ్రెసు వ్యతిరేక నాయకత్వం. ఎన్ని జాతీయ వ్యతిరేక శక్తులనో కూడగట్టటం, ప్రజలను, పవిత్రమైన కాంగ్రెసు సేవకులను, ప్రభుత్వ అధికారంద్వారా ఎంతఅవినీతికి, అధోగతికి తీసుకు పోవడం జరిగిందో చెప్పలేనంతగ వున్నాయి. వీరి క్రమశిక్షణ అంతా పైన పట్టాభి, క్రింద [illegible] జరుగదని ఒక ప్రచారం. ఏమైనప్పటికిని వెంటనే రాష్ట్ర కాంగ్రెసువారు, జిల్లా మొత్తం బహిరంగ విచారణ జరిపి, కలుపు మొక్కలను పీకిపారేయాలి. అలా చేయక పోయినట్లయితే కాంగ్రెసు [illegible] ప్రజల విశ్వాసం పోగొట్టుకోవడమే కాకుండా గ్రామాలన్ని, రాక్షస నాయకత్వానికి పోతాయని చెప్పక తప్పదు. ఈ ఎన్నికలలో ఎంతో మంది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య [illegible]

★ ★ ★ సభాగేయాలు ౧ ★ ★ ★

## పెన్నాకన్నెయ ప్రణయ ఘోషలు

★

తెలతెలని
హిమశిఖరాల
కదవానికి
కేకొన్నటు
సుడిదిరిగ
కెరటాలవి
బుసగొడుతూ
పోతున్నవి...
మేఘాలను
చుంబించను
ఉవ్విళ్లుగ
లేస్తున్నవి...
★
అటుగట్టును
రాచుకుంటూ
ఇటుగట్టును
ఒరుసుకుంటూ
రాజసంతో
కోజుకుంటూ
సముద్రుడితో
సమరానికి
ఉగ్రంతో
కళ ఘళమని
ఉరుకుతున్నది
తెలుగు పెన్న...
★
ఉదయారుణ
కోపాలను
సంధ్యారుణ
ప్రణయాలను
చిరుతెరగల
గానాలను
చిలికిస్తూ
ఒలికిస్తూ
వడివడిగా
పరుగులతో
కదిలిందటు
కన్నె పెన్న...
★
పొంగిపొరలే
యౌవనంలో
మెరుపుతీగెల
భంగిమలతో
ఆవకట్టల
అధిగమిస్తూ
బంధనాలను
త్రుంచుకుంటూ
పొంగుతున్నది
ప్రణయసీమకు
సముద్రుడితో
సమరానికి
సాధ్యమైతే
సరసానికి
కాకుంటే
విరసానికి
★
తుఫానుంబోని
భంగిమంతో
విలయనృత్యం

సలుపుకుంటూ
ప్రణయగానం
పాడుకుంటూ
ఉబ్బలంబుగ
దృశ్యసంపద
చూచువారికి
పంచిపెడుతూ
అటుతూలుతూ
ఇటు తేలుతూ
తూలి తేలి
ఆడుతూ నవ
మధురవాహిని
తెలుగుమోహిని
సరసమునకో
విరసమునకో
సముద్రుడిపై
సమరానికో
విజయఘోషణ
పెట్టుకొంటూ
వెడుతున్నది
కన్నె పెన్న...
★
పమిట చెరగును
విసురుతూ తన
పరిసరాలను
దోచుకుంటూ
ప్రణయ వృత్తి
ప్రదర్శనలతో
నవ్వుపువ్వుల
విరియజిమ్ముతు
తెలుగుకాంత
రంగు పూలను
కులుకుతూ శిఖ
ముడుచుకుంటూ
చిలిపిచిలిపిగ
నవ్వుతుంటూ
వలపు తేనెల
సోలిపోస్తూ
తల్లి గారికోట
ఫలముల
తనివిగా ఒడి
తేర్చుకుంటూ
తిరులుమున్నది
తిరుగు పెన్న...
కులుకుచున్నది
కలికి పెన్న...
సరసమునకో
విరసమునకో
సముద్రుడిపై
సమరమునకో
సాగుచున్నది
తెలుగు పెన్న
ఏగుచున్నది
మధుర పెన్న...
★
అత్త పైనో
పొంగోడలు
అపురూపను

పాదివట్టి
మగనిపైని
గపాలపంతా
సవతిపై కై
పాలవంతె
మనసులో కో
పాలవంత
అక్క పైయిటు
కక్కకుంటూ
చిక్కపట్టి
భూగుడి నిల
చిలిపితనమున
మంచిపోతే
ప్రణయఘోషలో
వేదఘోషలు
దిక్కులేని
ప్రజల ఆరపులు
చెవినిబడక నె
సాగిపోతే
పెక్కరిస్తూ
వెళ్లిపోతే
కడుపుమండిన
వేదశాపం
గుడి బిరాలిన
కూలికోపం
ఏకమై ఆ
సమరమందున
కృష్ణ గౌతమి
గోదావరి
తుంగభద్ర
వంటి కన్నెలు
ఈ మెకంటే
పెరుగమున్నలు
పడతులంతా
ప్రతిఫలంబుగ
ఏకమై ఈ
కొండపిల్లను
చిలిపికన్నెను
చెవులు నులమక
విడుతురా?
★
ఎందుకే ఈ
ప్రణయఘోషలు?
ఎందుకే ఈ
తొట్రుపాటు?
ఎందుకే ఈ
అట్టహాసం?
ఎందుకే ఈ
పాలపొంగులు?
ఎందుకో యమ్మా...
ఆగవే ఓ
కన్నె పెన్నా
ఆగవే ఓ
కలికి పెన్నా
ఆగు ఆగమ్మా...
మాయమ్మ గడియల
నిలుకే యిటు
మునిసిపోతమ్మా.

[23-9-49]

**ఖాళీస్థలం అమ్మకము**

★

నెల్లూరు రంగనాయకపురంలో వేదాంతాచారిగారి యింటికి ఎదురుగా మూలగా 176 అంకణముల ఖాళీస్థలం అమ్మకమునకు సిద్ధముగావున్నది. మొత్తంగా గాని, ప్లాట్సుగా గాని యివ్వబడును. వివరములు నావల్ల తెలుసుకోవచ్చును.

కె. జగన్మోహనరావు,
జవహర్లాల్ రోడ్డు – నెల్లూరు.

**జమీన్ రైతు**

విరోధి ఆశ్వయుజ శుద్ధ నవమి
30-9-1949 :: శుక్రవారం

## అక్టోబరు 2

అక్టోబర్ రెండు భారత జాతికి పర్వదినం. ఒక్క భారత భూమండలానికేగాదు, సకల జగత్తుకు ఆనాడు పర్వదినమే. భారత భాగ్యవిధాత, స్వాతంత్ర్యసంసిద్ధికై యూతనిచ్చి చైతన్య శక్తిని దేశమంతా వ్యాపింపజేసిన భవిష్యద్ద్రష్ట యుగపురుషుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జన్మించిన పుణ్యదినం స్మరించినప్పుడు ఆయన మనముందు నిలిచేవుంటాడు. పరదేశపాలనలో బంధితులై జీవచ్ఛవములవలె పడివుండిన మనుష్యులలో చైతన్యం కలిగించి స్వాతంత్ర్య పిపాసను రేకెత్తించిన మహనీయుడు మహాపురుషుడు మనకికలేడు. కాని, ఆ మహాపురుషుని కృషి మూలమున, ఆ దివ్యమూర్తి తపస్సిద్ధి ఫలితముగా సమకూరిన స్వాతంత్ర్యాన్ని మాత్రం మనం అనుభవిస్తున్నాం. కనుకనే ఆయనను మనం మరచిపోలేము – మరచిపోరాదు. మహాత్ముడు జన్మించిన పుణ్యదినమందైనా, మనం ఆయన అడుగుజాడల్లో నడచి, ఆయన పవిత్రనామాన్ని కళంకితం చేస్తున్న దుష్టశక్తుల నిర్మూలనకు బద్ధకంకణులమౌదాం. మన స్వరాజ్యాన్ని సుస్థిరం చేసుకొని, శాంతి సౌభాగ్యాలకు కృషిసల్పుతూ మహాత్ముని ఎల్లవేళల స్మరింతుగాక.—

## నిషేధం

★

ఇప్పటికైనా మద్రాసు ప్రభుత్వం ముందంజ వేసినందుకు సంతోషం.

ఆంధ్ర, తమిళ, కేరళ, కర్ణాటక రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీలు, వాటి అనుబంధ సంస్థలను తే 27 ది నుండి చట్టవిరుద్ధ సంస్థలుగా ప్రకటించింది. భారత దేశంలో కమ్యూనిస్టుపార్టీని నిషేధించడంలో మద్రాసు రెండవది, మొదటిది పశ్చిమ బంగాళము. ఆ రాష్ట్రంతో పోలిస్తే, మన రాష్ట్రంలో వారి అరాచక చర్యలు ఏమాత్రం తక్కువగాకపోయినా, ప్రజాశాంతి రక్షణ చట్ట సహాయంతో కొంతవరకైనా రాష్ట్రంలో శాంతిని కాపాడగలమేమోనని, పార్టీని నిషేధించమని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘం ఏనాడో ప్రభుత్వానికి సలహాయిచ్చినా, యింతకాలం ఓపిక పట్టింది. కాని దినాలు గడిచేకొద్దీ కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఎంతమాత్రం సహించరానంతటి విపరీతమైపోయింది.

హైదరాబాదులోని కల్లోలిత పరిస్థితులను అవకాశంగా గొని కృష్ణాజిల్లాలో వారు చేయు దురంతాలకు హద్దులేకపోయింది. తెలంగాణా జిల్లాలో రైతు – కూలీలమధ్య వివాదాలను కల్పించి, పండిన పంటలనుకూడా దోపిడి చేశారు. మలబారులో వీరి దుర్మార్గాలకు లెక్కలేదు. ప్రతిజిల్లాలో వీరు ఎంతో కొంత అశాంతిని కల్పిస్తూనేవచ్చారు. కడకు ఈ ఆటలు సాగనివ్వకపోయేటప్పటికి జైళ్ళలో బహిరంగతిరుగుబాట్లు, బయట పోలీసులతో గొరిల్లాయుద్ధాలు సాగిస్తున్నారు. నిన్న-నేడు చేరినవార్తలనుబట్టి, తమిళనాడులో ఫ్యాక్టరీ పెట్టి, మందుగుండు తయారుచేసి ప్రభుత్వముతో సాయుధతిరుగుబాటుకు సన్నద్ధమవుతున్నారంటే, యీ పార్టీమూలంగా దేశానికి యెంతప్రమాదం వున్నదో బోధపడుతుంది. వీటన్నిటిని గమనిస్తే మద్రాసుప్రభుత్వం పరిస్థితులు మరీ విషమించకముందే యీ చర్యకైకొని రాష్ట్రప్రజలకు, దేశానికి చాలా ఉపకారం చేసిందని చెప్పవలసివున్నది—

నిషేధం అమలుకువచ్చిన 27 తేది నుండి రాష్ట్రం మొత్తం పైకమ్యూనిస్టులను అరెస్టుచేస్తున్నది. కాని పేరుబడ్డ కమ్యూనిస్టులకంటే, కమ్యూనిస్టుపార్టీలోవున్నారని తెలియనివ్యక్తులవల్లనే కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమంతా నిరాఘాటంగా నేడు సాగిపోతున్నదని ప్రభుత్వం గమనించడం అవసరం. ఈ ముసుగులోవున్న వ్యక్తులను అధికారులకనిపెట్టి పరివర్తించగలరా అంటే నేడు పోలీస్ శాఖలోవున్న స్థితిచూస్తే వ్యతిరేకంగా చెప్పవలసివుంటుంది. లేకపోతే ప్రభుత్వవారంటును తప్పించుకొని, ప్రతిగ్రామం సంచరిస్తున్న 'వాంటెడ్ కమ్యూనిస్టుల' నొక్కరినైనా పట్టుకోగలుగుతున్నారా? దొరికినవారిని జైలుకుచేర్చేవరకైనా వదలకుండా వుంటున్నారా? లూధియానా జైలులోపలినుండి 27 అడుగులు సొరంగం త్రవ్వకొని కమ్యూనిస్టు డిటెన్యూలు తప్పించుకొని పోయారంటే యిది ఎవరి అజాగ్రత్త? దీనిని అజాగ్రత్త అంటామా లాలూచీ అంటామా? ఇలాటివి దేశంలో ఎన్నో జరుగుతున్నవి. శిక్షించవలసినవారిని చూడకుండా, అమాయకులపై అమానుషచర్యలు జరిపేపద్ధతి మన పోలీసులలో నాటుకొనివుంది. ఈవిషయంలో మంత్రివర్గం ప్రమత్తతతో మెలగవలసివుంటుంది.

ప్రభుత్వం నిషేధించిన కమ్యూనిస్టు అధీన సంఘాల పట్టికలో ముఖ్యమైన విద్యార్థి ఫెడరేషన్, యువజన సంఘాలను వదలివేసింది. కమ్యూనిస్టుపార్టీకి యివి కుడిభుజంలాంటి సంఘాలని ప్రభుత్వం గ్రహించి వాటిని నిషేధించవలసివుంది—

కేవలం కమ్యూనిస్టుపార్టీని నిషేధించినందువల్లనే సంతోషంలేదు. కాంగ్రెస్ ప్రజలలో పేరబడి పనిచేసి వారికి కొంతకొంత ఆదుకొంటూ వారిలోని అసంతృప్తిని పోగొడుతూ, ప్రభుత్వంపట్ల వారిలో ఆశకలుగ చేయవలెను. లేని ఎడల ప్రభుత్వం తీసుకొన్న యీచర్య నిష్ప్రయోజన మౌతుంది.

ప్రభుత్వమూ పరిపాలనా లోపాలను తగ్గించి, ప్రభుత్వాలను పల్లెటూరి ప్రజలకు అందుబాటులో వుండునట్లుచేసి వారిలో ఏర్పడిన నిరాశ, నిస్పృహాలను తొలగించుటకు శక్తివంచనలేకుండా కృషిచేయవలెను.

ప్రజలూ యీవిషయంలో ప్రభుత్వంతో సహకరించి, దేశవిద్రోహాయకమైన యీదుష్టశక్తులను ప్రభుత్వానికి పట్టించడంలో తోడ్పడి దేశస్వాతంత్ర్యాన్ని సుస్థిరంచేయాలని మాకోరిక.

## చిత్రసమీక్ష

( మొదటిపేజీకొరక )

తమ పాత్రలను పోషించి చిత్రవిజయానికి తోడ్పడ్డారు. ప్రత్యేకించి చెప్పదగినంత చక్కగా ఎవ్వరూ నటించకపోవడమే కొంత నిరాశకలిగించింది. భానుమతి కొన్నిచోట్ల కొద్దిహాస్యాలోకించినా అనుకున్నంత మేరకు చేయలేదు. నాగేశ్వరరావు నలకైహొప్పులు సంపాదించుకున్నారు. శివరావు నటనలో అతిశయిస్తున్నా అతను చిత్రవిజయానికి చాలవరకూ తోడ్పడ్డాడనటం వాస్తవం. శివరావు కాలకుర స్వరతుల జంట క్షేమంగావుంది. అందరికంటె చిన్నశైలా, చిన్నమల్లన్నా ముద్దులొలికించారు.

అసంతృప్తి కలిగిస్తున్నవి-శైలామల్లన్నల శైశవదృశ్యం, ముగింపూ, ప్రతిరాత్రి పూర్ణచంద్రుడూ, అటే కదలకలేకుండా గోచరించడం, అత్తెత (స్వప్న) తీసుకరాగలిగినచోట అట్టే వదిలేయటం, క్లైమాక్సు అనుకున్నంతస్థాయికి రాకపోవటం-ఇత్యాదులు.

కానీ, ఆరునెలలకాలంలో అమితకీరనిషనిలో మునిగివున్న ఆర్టిస్టులతో యింత చక్కనిచిత్రం తీయగలిగారంటే అది భరణీవారి గొప్పతనం-మొత్తానికి బాక్సాఫీస్ హిట్ కాగల లక్షణాలన్నీ వున్నాయి భరణీవారి శైలామల్లన్నలో.

—ఆమంచర్ల శేషగిరిరావు.

## పాకిస్థాన్ జాబు

( మొదటిపేజీకొరక )

ధరలో విదేశీగుడ్డ భారతవస్త్రంతో పోటీకి నిల్వలేదని, దానివల్ల విలువగల విదేశీగుడ్డ ధరలు తగ్గిపోయి ఎక్కువ నష్టపడవలసి వస్తుందని కరాచీ పెట్టుబడిదార్లు యీ బహిష్కరణ పన్నాగాన్ని పన్నారు. ఏమైనా సామాన్య ప్రజ యీ 'కరాచీ వస్త్రలార్డుల' యీ వుద్యమానికి సుముఖంగాలేదని మాత్రం గట్టిగాచెప్పగలను.

★

ప్రభుత్వశాఖలలో ఖర్చుతగ్గించుకొనే ప్రయత్నంలో ప్రప్రథమంగా విదేశాంగశాఖ చర్యలు తీసుకొన్నదని న్యూఢిల్లీ స్టేట్సుమెన్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు. ప్రధానమంత్రి వ్యక్తిగత ప్రోత్సాహంపై కేంద్రంలో, యితరదేశాల్లో వున్న విదేశాంగశాఖలో కొంతమంది వుద్యోగులను వెంటనే తగ్గించివేయుటానికి నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది. ఇతరదేశాల్లో-పాకిస్థాన్లో కూడా - రాయబార కార్యాలయాలకు అనుబంధంగావున్న సమాచార ఆఫీసర్ల పదవులు రద్దుచేయుటకు విదేశాంగశాఖ నిశ్చయించిందని వావు తెలుస్తున్నది. ఇప్పటికి భర్తీచేయని కొన్ని పదవులు అట్లనేవుంచుతారట. ఢిల్లీలో అయిదు సహాయకార్యదర్శిపదవులు, ఒక సంయుక్త కార్యదర్శిపదవి రద్దుచేస్తారు. వచ్చే 48 కోట్ల బడ్జెట్ లోటును పూడ్చుటకు యీచర్యలు తీసుకోవలయునున్నదట. ఈసిబ్బంది, జీతాలు తగ్గింపుచర్యలు భారత ఆర్థికసమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చునట. ఇతరదేశాలలోని రాయబార కార్యాలయాలోద్యోగులకు యిదివరకటి జీతం నాటికి 5 వంతులు, ప్రయాణపుఖర్చుల్లో 10 వంతులు తగ్గిస్తారట.

ఇక్కడ (కరాచీలో) భారత హైకమీషనరు ఆఫీసుకు మూడుకార్లున్నవి. అందులో ఒకటి హైకమీషనరు స్వంతానికి, రెండు ఆతని ఆఫీసరుకు వుద్దేశించబడినవి. ఇటీవల ఒక కారు ప్రమాదానికి గురియై చెడిపోయినందున, రద్దుచేయబడింది. ఇంకో కారు ఒకపెద్ద ఆఫీసరుకే అమ్మివేయబడి, నెలకొక గవర్నరుకి దానికిబదులు ఒక బాడుగకారు తీసుకోబడింది. ఒకకారు రాత్రిల్లో

—కొరక 10పేజీలో

**బొమ్మల కొలువు**

పేరంటానికి పోవాలి!

★

బెంగుళూరు చీరెతో
బెనారసు చీరెతో
బెంగాలు చీరెతో
కర్నాటక చీరెతో
కోయంబుత్తూరు చీరెతో
సేలమంచు రవికతో
ఆర్గండి రవికతో
చంద్రరేఖ రవికతో
రంగురంగు పూలుగల
శీతాకోకచిలుకవలె
మహర్నవమి మహోత్సవానికి
పిల్చినట్లు రండి!

★

**లక్కీ స్టోర్సు**


చిన్నబజారు — నెల్లూరు.

**గనోక్వీన్**

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

**జిన్‌టాన్ మాత్రలు**




జగత్ప్రసిద్ధిచెందిన సువాసన టానిక్ మాత్రలు

రెడ్ పిల్స్
(RED—PILLS)
320 మాత్రలు ప్యాకెట్
60 ,, ,,

ఆరోగ్యమును బలమును చేకూర్చును

సిల్వర్ పిల్స్
(SILVER—PILLS)
1000 మాత్రలు ప్యాకెట్
150 ,, ,,

పెద్దప్యాకెట్ రు 2—2—0 ★ చిన్నప్యాకెట్ రు 0—8—6

Sole Stockists For Nellore Dt.,

**వాసన్ & కో.,**

W. 17/63 నెంబరు, ట్రంకురోడ్డు – నెల్లూరు.

# అక్టోబరు 1 తేది



★

నెల్లూరు మణి టాకీస్‌లో

★

రాళ్లబండి నటించిన కడాపటి చిత్రం
పాముపాటగా ప్రసిద్ధిపొందిన చక్కని కథ
పండిత పామర రంజకమైన ఉత్తమ చిత్రం

★ ★ ★

స్వస్తిక్‌వారి నూతన కళాసృష్టి

# ధర్మాంగద

— తారాసందోహం —

కృష్ణవేణి ★ డా॥ సుబ్బారావు ★ ఋష్యేంద్రమణి
రాళ్లబండి ★ లింగమూర్తి అందరూ ప్రముఖులే!

 ★  ★ 

డైరెక్టరు
హెచ్. వి. బాబు

స్టూడియో
శోభనాచల

*Sole Distributors:—*

**CHAMARIA TALKIE DISTRIBUTORS**

**Viziavada** **Guntakal** **Secundrabad**

ధాతువృద్ధికి ~~~~~

★ ఆనంద రసాయనము

★ సీసా 1-కి రు 5-0-0 లు

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్,

బ్రింపరోడ్డు—నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.

తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుగళియాపిళ్ళైవీధి - తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —



శాస్త్రీయమైన

భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో!

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధమునే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు

"ఆయుర్వేదశేఖర" — "వైద్యవిశారద" కాకర్ల వెంకటప్పయ్య,

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి — నెల్లూరు


కామినియానూనె [రిజిష్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—



ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిచోట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనో హరవాసవెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులం.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

పోస్టల్ పనివారల ప్రగాఢవాంఛ

# ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సంఘాన్ని బలపరచమని-

మనదేశములో అన్నికంగా కష్టపడుచున్న కార్మికులంతా తమ యిబ్బందులను తీర్చుకొనుటకు సంఘాలు పెట్టుకొన్నట్లు, అంచె తపాలా శాఖల కార్మికులు తమ యిబ్బందులను తీర్చుకొనుటకు, కొన్ని సంఘాలు స్థాపించుకోవడము అందరికి తెలిసినదే. టెలిగ్రాఫ్, రైల్వే మెయిల్ సర్వీసు, పోస్టల్, టెలిఫోను, యింజనీరింగ్ అను ప్రత్యేకశాఖలుండుటచే ఆయాశాఖ ఒక సంఘాన్ని యేర్పరచుకొని సుమారు 20 సంవత్సరములనుండి కృషి చేయుచున్నది. గుమాస్తాల పోస్టు మాస్టర్లు, పోస్టుమెన్లు తదితర క్రింది వుద్యోగులు పోస్టుమెన్ యూనియన్ను యేర్పాటుచేసికొన్నారు. ఇలాగు వేరువేరు సంఘాలుండుటవలన వారి యిబ్బందులు తీరవని చరిత్ర రుజువుచేసినందున, అన్నిటికిని సంఘటితపరచి, ఒకసంఘము పేరుతో వ్యవహారించునటుల చేయాలని కొందరు కృషిచేయగా, ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్ యూనియన్, ఆలిండియా పోస్టల్ అండ్ ఆర్. యం. యస్. యూనియన్, యిండియన్ టెలిగ్రాఫ్ అసోసియేషన్ అను మూడు సంఘములు కలిసి యూనియన్ ఆఫ్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్ వర్కర్సు (UPTW) అనుపేరు అక్టోబరు 1947 నుండి వ్యవహారించుటకు మొదలిడినవి. ఇంకా అచ్చటచ్చట చెదురుమాత్రముగల కొన్ని సంఘాలు తమ నాయకత్వమునకు లోటురాగలదని, భయపడి, యు. పి, టి. డబ్లులో చేరకున్నవి. ఇక యు.పి.టి. డబ్లులో ఆంధ్రరాష్ట్ర సంఘ ప్రాతినిధ్య హోదా (Status)ను గురించి అపోహాలుగల సభ్యులు కొన్నివివరాలు తెలిసికోవడము అవసరము.

ఆంధ్రజిల్లాలలో కొన్నిచోట్ల సంఘ కార్యక్రమము పొత్తుగాలేనందున, సంఘమును సంఘటితపరచి, సభ్యుల యిబ్బందులను తీర్చుటలో కృషిచేయుటకు ప్రత్యేకముగా ఆంధ్రరాష్ట్రసంఘముంటేగాని వీలుపడదని కొందరు ఆంధ్రరాష్ట్ర సంఘమునకు పునాదివేయుటకు 16-3-1947 ఐ. పి. టి. యూనియన్ (U.P.T.W అప్పటికి యేర్పడలేదు.) పేర బెజవాడలో శ్రీ డాక్టరు పి. శ్రీనివాసాచారి, M A Ph,D LoLd గారి అధ్యక్షతన సమావేశము యేర్పాటు చేసినారు. సుమారు 600 మంది వివిధప్రాంతాలనుండి హాజరై, ఆంధ్ర రాష్ట్ర సంఘము గుర్తింపబడునట్లు చేయుటకు ఒక కార్యనిర్వాహకవర్గాన్ని యెన్నుకొన్నారు. 3000 సభ్యత్వముగల 40 బ్రాంచి యూనియన్లతో బలవత్తరమైన రాష్ట్రసంఘముగా యేర్పడినది. అప్పటిలోవుండిన కేంద్ర ఐ.పి.టి. యూనియన్ ఆంధ్రరాష్ట్రసంఘమును జూన్ 1947 లో గుర్తించినది.

కాని ప్రభుత్వములో రాష్ట్రసంఘమును గుర్తించుటకు జరుగుచుండిన వుత్తరప్రత్యుత్తరాలు, అన్ని సంఘాలుకలిసి యు. పి. టి డబ్లుగా అవతరించినందువలన, వెనుకబడిపోయినది. తర్వాత యు. పి. టి. డబ్లుకు అనుబంధశాఖగా ఆంధ్రరాష్ట్రసంఘము గుర్తింపునట్లు పునః ప్రయత్నములు ప్రారంభింపబడినవి. యు. పి. టి. డబ్లు ప్రథమంలో గావించుకొన్న నిర్ణయాలలో ఆంధ్రరాష్ట్ర సంఘ పక్షపాతిగా లేకున్నను, అఖిలభారతసంఘంపై తేబడిన ఒత్తిడిఫలితంగా ఆంధ్రరాష్ట్ర సంఘమును ఒక స్వతంత్రమైన రాష్ట్రసంఘముగా (అఖిలభారత అనుబంధశాఖగా) 1948 డిసెంబరులో గుర్తించినది.

తర్వాత 29-5-49 తేది అనకాపల్లిలో రాష్ట్ర మహాసభ డాక్టరు లంక సుందరముగారి అధ్యక్షతన జరిగి భవిష్య కార్యక్రమముతో ముందుకు పోవుచున్నది. కాని ప్రభుత్వం యింతవరకు రాష్ట్ర సంఘమును గుర్తించలేదు. రాష్ట్రసంఘము డైరెక్టరు జనరలు, అసిస్టెంటు డైరెక్టరు జనరల్ గారినిచూచి నివేదికనుఅందజేసినారు. కేంద్రప్రభుత్వ మంత్రిగారైన కిద్వాయిగారిని 1949 జనవరిలో మచిలీపట్నంలో దర్శించి సంఘాన్ని గుర్తింపమని కోరియున్నారు. 5-9-49 తేది ఢిల్లీలో డాక్టరు లంక సుందరంగారు నాయకత్వమున రాయబారముపెడలి కిద్వాయిగారిని దర్శించిరి. వారు సప్టెంబరు ఆఖరువారంలో మద్రాసు రానున్నారని, మద్రాసులో అన్నివిషయములు నిర్ణయించగలనని హామీయిచ్చిరి. కాబట్టి ప్రభుత్వం రాష్ట్రసంఘమును త్వరలో గుర్తించనున్నది—

అఖిలభారతసంఘము, ఆంధ్రరాష్ట్రసంఘానికి యితర రాష్ట్రసంఘాల సమానప్రతిపత్తి యిచ్చిన పిమ్మట, యింకను మద్రాసుసంఘమునకు అనుబంధ శాఖగనుండాలని, ప్రభుత్వంగుర్తించినగాని, జిల్లాసంఘాలు, ఆంధ్రరాష్ట్రసంఘంతో సంబంధముంచుకోరాదని కొందరు సభ్యులు దురభిప్రాయ పడడం అసలుసమస్యను సరియైనదృక్పథంతో అర్థంచేసికోలేకనే, యు. పి. టి. డబ్లు అక్టోబరు 1947-లో యేర్పడి, తొమ్మిదిమాసముల వరకు ప్రభుత్వము గుర్తించకపోయినప్పటికి యూనియన్ సమస్యలు యు. పి. టి. డబ్లు, పేరుతోనే జరుగుచుండినవేకాని, సంబంధాలను మానుకొన్నారా? లేదు.

అలాంటప్పుడు ఆంధ్రరాష్ట్ర సంఘముతో వ్యవహారించకూడదనుటలో అర్థమున్నదా? మద్రాస్ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్రసంఘ అధికార పత్రికయగు "సెంటినల్" లో అనేకపర్యాయములు ఆంధ్రరాష్ట్ర సంఘమును గురించి, "కార్యదర్శి నోట్సు" అనుశీర్షిక క్రింద వ్రాయబడిన వాటిని పరిశీలించిన, ఆంధ్రరాష్ట్రసంఘాన్ని ఒక సమానరాష్ట్ర సంఘముగా గుర్తించినట్లు స్పష్టమగుచున్నది. "మద్రాసురాష్ట్రము వైశాల్యములో పెద్దదగుటచే, యూనియన్ నిర్మాణము (Organisation) కష్టముగానున్నది కాబట్టి ఆంధ్రరాష్ట్ర సంఘము యేర్పడుట యెంతయు అవసరము"(మార్చి 1947)

"అన్ని సంఘాలుకలిసి యు. పి. టి. డబ్ల్యు.గా యేర్పడుటకు జరుగనున్న అన్నిరాష్ట్ర ప్రతినిధుల కలకత్తాసమావేశమునకు ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులగు శ్రీ మహాదేవయ్య, ధనంజయరావుగార్లు రావడము అభినందనీయము, వారు మద్రాసురాష్ట్ర ప్రతినిధులతో కూడకలిసి కృషి చేయగలరని ఆశించెదను" (1947 జూన్). మద్రాస్ సర్క్యులర్‌లో యు. పి. టి. డబ్ల్యు.ను నిర్మాణముచేయుటకు ఎన్నుకొనబడిన కమిటీ సభ్యులలో ఆంధ్రరాష్ట్రసంఘము తరపున శ్రీ మహాదేవయ్యగారొకరు. వారు అనారోగ్య కారణముగా రాజీనామాపంపగా వారి బదులు యింకొకరిని యెన్నుకోవలసినదిగా ఆంధ్ర రాష్ట్ర వర్కింగ్ కమిటీకి వారి రాజీనామా పత్రము పంపెను (జూన్ 47)"...ఇవన్నియు ఆంధ్రరాష్ట్రసంఘముండని, అది యితర రాష్ట్ర సంఘాలవలెనే పనిచేస్తుందని మద్రాసురాష్ట్ర కార్యదర్శి స్పష్టమైనభాషలో గుర్తించినట్లు

—[illegible] 7 వ పేజీలో